# ధనం న మూలమ్



## ఎమ్.వి.వి. సత్యనారాయణ

**చీ**మ చిటుక్కుమంటే వినిపించే నిశ్శబ్దం. మందుల వాసన. తెల్లటి యూనిఫాంస్‌లో నర్సులూ, వార్డుబాయ్‌లూ వేస్తున్న మెత్తటి అడుగుల చప్పుడూ, ఎక్కడో శస్త్రచికిత్సా పరికరాల గలగల చప్పుడూ – ఇవన్నీ చీమ చిటుక్కుమంటే అయ్యే చప్పుడుకంటె కొద్దోగొప్పో తక్కువే –

డా. గంగాధర్ నవ్వుతున్నాడు. ఆ నవ్వులో సంతోషం లేదు. ఆర్తి వుంది. ఆపరేషన్ థియేటర్‌లో ప్రవేశించే అర్హత తనకు లేదు. ఆపరేషన్ చేయబోయేది తన అక్కయ్యకే. బంధువులున్న థియేటర్లోకి వుద్యోగులను రానివ్వరు. ఆసుపత్రి నియమాల్లో అదీ ఒకటి!

అయినా అక్కయ్యకు 'ఓవరీ'మీద ఆపరేషన్ చేస్తుంటేమాత్రం తాను ఎలా వెళ్ళగలడు? తనకు తల్లి ఎంత బాగా గుర్తుందో అక్కయ్య కూడా అదే హృదయంమీద అంతే స్పందనతో గుర్తుండిపోయే ప్రాణి!

ఎలిమెంటరీ స్కూల్లో చదువుకునేటప్పటి నుండీ బయటి ప్రపంచంలో తనను అక్కయ్యే తల్లిలాగా కాపాడుకుంటూ వచ్చేది.

అలాంటి అక్కయ్య ఇప్పుడే కొన్ని కొన్ని క్షణాలక్రితం స్ట్రెచ్చర్‌మీద పడుకుని ఆపరేషన్ థియేటర్‌లోకి సాగిపోయింది. ఆకుపచ్చరంగు వస్త్రంచాటున అక్కయ్య శరీరం వడిలిపోయిన తోటకూర కాడలాగావుంది. అయినప్పటికీ మొహంలో కళ.

అక్కయ్య మొహాన ఎప్పుడూ అర్ధరూపాయి బిళ్ళ

అంత ఎర్రటి బొట్టు!

అపరేషన్ థియేటర్ గుమ్మంవరకూ స్ట్రెచ్చర్‌తో బాటు అడుగులువేశాడు డా. గంగాధర్. ఆకుపచ్చరంగు వస్త్రం చాటునుండి అక్కయ్య తనచేతిని చాపింది.

తన రెండు చేతులతో అక్కయ్య చేతిని అందుకున్నాడు డా. గంగాధర్.

"భయపడుతున్నావా గంగా?" అంది అక్కయ్య.

డా. గంగాధర్ మెడిసిన్ చదివేటప్పుడూ, హౌస్‌సర్జన్ చేసేటప్పుడూ ఎందరో రోగులను చూశాడు. లెక్కపెట్టడానికి సాధ్యంకానన్ని రోగాలను చూశాడు. మనిషి ఎంత సౌఖ్యంగా బ్రతకగలడో మరెంత నరకం అనుభవించగలడో కూడా బేరీజు వేసుకున్నాడు.

అవన్నీ ఒక ఎత్తు! అక్కయ్యకు జరిగే అపరేషన్ మరోయెత్తు! పిరికితనం అంటే ఏమిటో తొలిసారిగా డా గంగాధర్‌కి అనుభవంలోకి వస్తోంది.

నిజమే! అక్కయ్య చెప్పినట్లు తాను నిజంగానే భయపడుతున్నాడు.

మాటరాక కనురెప్పలు టపటలాడించి మొహం ప్రక్కకు తిప్పుకున్నాడు.

చేతోత్త మృదువుగా వ్రేళ్ళు లాగింది అక్కయ్య.

"ఒరేయ్ భయపడక! ఒక ఏడాది తర్వాత నీ చేతుల్లో బంగారు మేనల్లుడిని వుంచుతాను! వాడిని కూడా నువ్వే డాక్టర్‌ను చెయాలిరా!"

"చేస్తానక్కయ్యా! తప్పకుండా డాక్టర్‌ను తయారుచేస్తానక్కయ్యా! నీ చేతుల్లోంచి ఎదిగి ఎదిగి ఈ బక్కవాడు ఒక డాక్టరయినట్లే నీ కడుపులో పడిన నలుసును కూడా ఒక ఎం.డి.ని చేస్తానక్కయ్యా! ఆఁ! చేస్తాను!"

మనసుకూ వాచకానికీ లంగరందలేదు. అయినా అతడి మనసులో చెలరేగుతూన్న ప్రకంపనను అర్థం చేసుకుంది అక్కయ్య. ఆమె మొహంలోకి కొత్తకళ జతకలసింది. ఎర్రటి బొట్టుమీద ఆ కొత్తకళ మిలమిలలాడింది.

మనసూ మనసూ మాట్లాడుకుంటూంటే నోటికి పనితగ్గిపోతుంది.

ఛీఫ్ అతడి భుజంతట్టేవరకూ యింకా స్ట్రెచ్చర్ అక్కడేవున్నట్టు భ్రమపడ్డాడు డా. గంగాధర్. థియేటర్‌లోకి వెళ్ళిపోయింది స్ట్రెచ్చర్. ఛీఫ్ మరోసారి అతడి భుజంతట్టి స్ట్రెచ్చర్ వెళ్ళిన వైపు అడుగులు వేసుకుంటూ వెళ్ళిపోయాడు.

పిల్లలు పుట్టడానికి అండంలో వీర్యకణం సంయోగపడటం ఒక్కటే కారణమైతే, పిల్లలు పుట్టకపోవడానికి సవాలక్ష కారణాలుంటాయి. వాటిలో ఒక్క కారణమే అక్కయ్యపాలిట పెద్ద దోషమైకూర్చుంది.

డా. గంగాధర్ గోడకి చేరగిలపడ తలవాల్చాడు.

నడవాలో గుమ్మడి... దానికి చేరగిలపడి నిలబడ్డాడు బావగారు. ఆపరేషన్‌కి సిద్ధపడబోతూన్న అత్యవసానికి వెళ్ళేం. కొన్నాళ్ళ వాళ్ళిద్దరూ హృదయానికి బాగా దగ్గరవు వచ్చినవాళ్ళు.

డా. గంగాధర్ ఆయనవైపు నడిచాడు.

బావగారి చేతిని ఆప్యాయంగా అందుకున్నాడు డా. గంగాధర్.

అక్కయ్య తనను అంత ప్రేమగా చూసుకోవడానికి బావగారి సహకారం కూడ పూర్తిగావుంది. అసలే డా. గంగాధర్ తల్లీ తండ్రి మధ్యతరగతి మనుషులు. డా. గంగాధర్ యింటికి పెద్దవాడు. అతడికంటె పెద్దది శశికళ. మగవాళ్ళలో డా. గంగాధర్ పెద్దవాడు. డా. గంగాధర్ తరువాత ఇద్దరు మగవాళ్ళు.

అక్కయ్య పెళ్ళీ, తమ్ముళ్ళ చదువు సంధ్యలూ డా. గంగాధర్‌మీదనే పడిపోయాయి. తన చదువు సంధ్యలు చక్కబెట్టుకుంటూనే ఇంటి వ్యవహారాలను చక్కబెట్టుకుంటూ వచ్చాడు డా గంగాధర్.

తనకు అందుబాటులో వున్నవ్యక్తితో శశికళ పెళ్ళి జరిపించాడు.

హౌస్‌సర్జన్ పూర్తయాక ఒక సివిల్ అసిస్టెంట్ సర్జన్ వద్ద డాక్టర్‌గా చేరాడు. సివిల్ అసిస్టెంట్ సర్జన్ చాల మంచివాడు చక్కటి ప్రాక్టీసున్నవాడూనూ. డా. గంగాధర్‌కి బాగానే డబ్బు ముట్టచెప్పేవాడు.

తమ్ముళ్ళ చదువులు గట్టెక్కి వాళ్ళిద్దరూ గవర్నమెంట్ ఉద్యోగాల్లో స్థిరపడ్డారు

"తమ్ముడూ! పెళ్ళిచేసుకోరా!" అంది శశికళ ఒకనాడు.

సంక్రాంతిపండుగకు అక్కనూ బావనూ యింటికి తీసుకువచ్చాడు డా. గంగాధర్.

డా. గంగాధర్ చాలసేపటివరకూ మాట్లాడలేదు

"ఆదాయం చాలదనేనా నీ బెంగ?" అంది అక్కయ్య తంగి.

"ఎందుకు చాలదక్కయ్యా! మనమేమైనా బంగారం మింగుతామా? నా వుద్దేశ్యంలో యిప్పుడప్పుడే పెళ్ళిచేసుకోవాలనిలేదు" అన్నాడు డా. గంగాధర్.

"గంగా! నీ నెత్తిమీది బాధ్యతలు తప్పుకున్నాయి కదా. ఇకనైనా నువ్వొక యింటివాడివైతే చూచి సంతోషించాలనుందిరా!"

"నాకింకా చదువుకోవాలనుందక్కయ్యా"

"చదువా! ఇంకా ఏం చదువుతావు?"

"పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేయాలనుంది"

"ఎందుకు? ఈ చదువు చాలదనా?"

డా. గంగాధర్ నవ్వి వూరుకున్నాడు విద్య దాహం అలాంటిది. కొంత మందికి సులువుగా దాహం తీరుతుంది. సులువుగా దాహం తీరనివారి కోవలోకి

## పెద్దల చమత్కారాలు

### "మాసం మాసం"

ఏమిటోయ్- ఆ పత్రిక ఏ నాడూ సరిగా రాదు- అని అడిగాడు ఒకతను తన మిత్రుణ్ణి

పోన్లేద్దూ ఆడవాళ్ళ మాస పత్రిక కదా! ప్రతి నెలా ఖచ్చితంగా ఒకే తేదీకి ఎలా వస్తుంది? అన్నాడు.

### జాంగ్రీలు

అనాథ శరణాలయంలో కొందరు పిల్లలు పెరిగి పెద్ద వాళ్ళయ్యారు. స్వయం ఉపాధి వృత్తుల్లో శిక్షణ ఇచ్చాక వాళ్ళందర్నీ బయటకు పంపిస్తూ శరణాలయం అధికారి- ఇన్నాళ్ళూ నాలుగు గోడల మధ్యా వున్నారు ఇప్పుడు బయటి ప్రపంచంలోకి వెళ్ళున్నారు జాగ్రత్తగా వుండండి వయసులో వున్నారు డబ్బు ఆశచూపి చాలా మంది మీ బ్రతుకులతో ఆడుకుంటారు పెళ్ళి చేసుకుంటామని మోసగిస్తారు- అని హెచ్చరించాడు.

అమ్మాయిలందరూ ఒకరి మొహాలు ఒకరు చూసుకున్నారు.



ఒక అమ్మాయి ధైర్యం చేసి అడిగింది- డబ్బు ఆశ చూపే వాళ్ళు కూడా వుంటారాసార్ అని.

అవును అని చెప్పాడు ఆ అధికారి.

కాని మా వార్డెన్ మమ్మల్ని బెడ్‌రూమ్‌లోకి తీసుకెళ్ళాక రెండు జాంగ్రీలు మాత్రమే ఇచ్చేవారు- అంది ఆ అమ్మాయి.

శరణాలయం అధికారి నోరెత్తితే ఒట్టు.

### రంగు

ఒక అమ్మాయికి రాగి రంగు జుట్టు గల అబ్బాయి పుట్టాడు.

ఈ అబ్బాయి తండ్రి జుట్టు రంగు ఎరుపా? అని అడిగింది నర్స్

ఏమో ఎలా చెప్తాం. చీకట్లో చూశానంది ఆ అమ్మాయి

ప్రయాగ

## క్రీడారంగం క్విజ్

(1) మార్టినా, క్రిస్ ఎవర్ట్‌లను ఒకే టోర్నమెంట్‌లో వరుసగా ఓడించడం అంత సులభం కాదు. దీనిని ముగ్గురు సాధించగలిగారు. ఎవరెవరు?

(2) ఒక టెస్ట్ మ్యాచ్ ఆడుతూ, అదే టెస్ట్‌లో అంపైరింగ్ చేసిన క్రికెటర్ ఎవరు?

(3) 'బ్రిటిష్ ఎంపైర్ గేమ్స్'ని ప్రస్తుతం ఏ పేరుతో పిలుస్తున్నారు?

(4) "రన్నింగ్ ఇన్‌టు హండ్రెడ్స్" అనే పుస్తకం రచించిన ప్రముఖ బ్యాట్స్‌మన్ ఎవరు?

(5) 'వర్టికల్ మరథాన్' అంటే ఏమిటి?

(6) 'హిక్కీయాష్' అనే నిక్‌నేమ్ ఎవరికుంది?

(7) మహమ్మద్ అజారుద్దీన్‌కు ఉన్న రెండు వరల్డ్ రికార్డ్స్ ఏమిటి?

(8) బోర్గ్, విలాండర్, ఇవాన్‌లెండిల్ ఈ ముగ్గురు టెన్నిస్ క్రీడాకారులకు ఉన్న పోలిక ఏమిటి?

(9) ఈ సంవత్సరం వింబుల్డన్‌లో రెండు టైటిల్స్ సాధించిన దెవరు?

(10) వింబుల్డన్‌లో అత్యధిక మ్యాచ్‌లు గెలుచుకొన్న మహిళ ఎవరు?

(జవాబులు ఈ సంచికలో నే) –వీరజైకిరణ్

పెరాడు డా గంగాధర్

డిప్లొమాలకు అప్లయ్ చేశాడు స్కీన్ డిటెస బోరొచ్చింది ఆ రంగం డాక్టర్ గంగాధర్‌కి యిష్టం లేదు అయినప్పటికీ టెస్ట్ రాసి మెరిట్‌లో కొట్టుకు వచ్చిన సీట్లలో తనకంటూ కేటాయించిన సీటది అది వదులుకుంటే ఎలా!

డిప్లొమా చేయడం ప్రారంభించాడు

ఆయనకి కావలసింది సర్టికల్ సైడ్ డిప్లొమా

కేటాయించబడింది మెడికల్ సైడ్ డిప్లొమా. డిప్లొమా చేస్తున్నాడన్న మాటే కాని కావలసినంత అసంతృప్తి చోటు చేసుకుంది మెదడులో. మరో వైపు ఏదో చేస్తూన్న సంతృప్తి! ఆ మాటకి వస్తే మెడిసిన్ ఎంట్రన్స్ పరీక్ష లప్పటి నుండీ విద్యాదాహం తీర్చుకోవడంతో అసంతృప్తి ప్రారంభమయింది

ఎంట్రన్స్ పరీక్షలు రాసేటప్పుడు కోచింగ్ ఫీజులు కట్టుకోవడం ప్రయాణం ఖర్చులు తట్టుకోవడం– ఇవన్నీ కష్టం కాలేదు. యాప్టిట్యూడ్ టెస్టులో తన ప్రక్కగా పడిన అమ్మాయి తనను డిస్టర్బ్ చేయకుండా వుండి వుంటే మరింత మంచి రాంక్ వచ్చేది

డబ్బు ఖర్చయితే అయింది కాని మంచి రాంక్ వచ్చింది కాదు

కేవలం అయిదే అయిదు మార్కుల్లో తనకో ముదనష్టపు రాంక్ సమాధానపడి పోయింది. లేకపోతే-తనవల్ల మంచి రాంక్ తెచ్చుకోగలిగిన ఆదే పరీక్షహాలు అమ్మాయి తనకంటే సులువుగా ముందు సీటు సంపాదించుకుంది

డా గంగాధర్ శాయశక్తులా తిరిగితేనే కాని మెడిసిన్ సీటు లభించింది కాదు. అప్పటికి క్లాస్ లు ప్రారంభమై పోయింది ఆ అమ్మాయి నోట్సు సాయం చేస్తేనే కాని తనసాటి మెడికోస్‌ను అందుకోలేక పోయాడు డా గంగాధర్

రాగింగ్‌లో సీనియర్స్ అతడిని నోట్స్ విషయంలో ఏడిపించారు కూడా! అసంతృప్తితోనే మొదటి సంవత్సరం గడిచిపోయింది మొదటి సంవత్సరం మార్కులు బాగానే తెచ్చుకున్నా రెండో సంవత్సరం మెడికల్ కాలేజీ మారిపోవలసి వచ్చింది.

ఉద్యోగరీత్యా తండ్రి మరో వూరు బదిలీ అయాడు

మెడికల్ కాలేజీ మార్చమని పట్టుబట్టాడు తండ్రి పోనీ ఆయనకి మెడికల్ కాలేజీ వున్న వూరు బదిలీ అయిందా అంటే అదీలేదు. గంగాధర్ ఎక్కడైనా హాస్టల్‌లో వుండి భోజనం చేయవలసిన వాడే.

అయినా సరే మెడికల్ కాలేజ్ మారిపోక తప్పలేదు గంగాధర్‌కి.

డబ్బు వుండి కూడా తీర్చలేని అసంతృప్తి మరొకటి తటస్థించింది గంగాధర్‌కి. ట్రాన్స్‌ఫరయి వెళ్లిపోతుంటే మెయిల్ వద్దకు పరుగెత్తుకుంటూ వచ్చింది పరీక్షహాలమ్మాయి ఆమె కళ్ళలో తడి!

"మీరు వెళ్ళిపోవడం నాకిష్టం లేదు!" అందా అమ్మాయి.

"ఏం? ఎందుకిష్టం లేదు!" అడిగాడు గంగాధర్.

కంపార్ట్‌మెంట్ కిటికీ చువ్వలు పట్టుకున్న ఆమె చేతివ్రేళ్ళు వణికాయి ఆమె మొహం నిండా చిరు చెమటలు కమ్మాయి ఆమె పెదిమలల్లల్లాడాయి. నిండా ఇరవై సంవత్సరాలు లేని ఆ అమ్మాయికి తన మీద అంత అభిమానం పుట్టుకు రావడానికి కారణం ఏమిటి?

అదేమిటో గంగాధర్‌కి అర్థమయేటప్పటికి మెయిలు కదిలింది.

"నేను మిమ్మల్ని ప్రేమిస్తున్నాను!" అందామె కంగారుగా.

మెయిలు మరింత కంగారుగా పరుగు ప్రారంభించింది. గంగాధర్‌కి ముచ్చెమటలు పోశాయి. తనను ఒక ఆడపిల్ల ప్రేమించింది. తనను కూడా ఒక ఆడపిల్ల ప్రేమిస్తోంది. ప్రేమా దోమా తెలియనిదల్లా తనకు మాత్రమే!

ఆమె బాగా డబ్బున్నవాళ్ల పిల్ల అయినా ఆమెతో సరిసమానంగా డబ్బులేని తనను ప్రేమిస్తోంది. డబ్బుతో కొనలేనిది ప్రేమ ఒక్కటే. ఆమెను తాను కూడా ప్రేమిస్తున్నట్టు చెప్పి వుండవలసింది. ఏం చెబుతాడు?

మెయిలు ప్లాట్‌ఫాం దాటింది. ఆమె మెయిలు వెంట పరుగెత్తుకుంటూ రావడానికి ఇది సినిమా కాదు. వాస్తవ జీవితం! ఆమెతో తరువాతి జీవితంలో టెలిఫోన్‌లో మాట్లాడాడు. ఆమె మెడిసిన్ యింకా పూర్తి కాక ముందే పెళ్లి కూడా చేసుకుంది. డా. గంగాధర్ జీవితంలో ఆమెతో మెయిలు వద్ద మాట్లాడలేక పోవడం అతడికి తరువాతి జీవితంలో తీరని అసంతృప్తులలో ముఖ్యమైనదిగా మిగిలిపోగలదని వూహించలేక పోయాడు

కొత్త మెడికల్ కాలేజీలో చదువు సాగుతోందన్న మాటే కాని తమ్ముళ్ల చదువులు ఎలా వున్నాయో వాళ్ళు కూడా తనకు లాగానే బాగా చదువుకుని బాగుపడతారో లేదనే అసంతృప్తి వేధిస్తూ వచ్చింది. సెలవుల్లో యింటికి వచ్చినప్పుడు అక్కయ్య దగ్గర మనసువిప్పి చెప్పుకునేవాడు

"అన్నింటికీ పరిష్కారం కాలమే చూపిస్తుంది. త్వరగా భవిష్యత్తులోకి ఎదిగి పోవాలనీ, తాను వూహించిందే జరిగితీరాలని కోరుకోవడం మన తొందరపాటు తప్ప వేరే ఏమీ కాదు నీ డ్యూటీ నువు చెయ్! అంతే జరగబోయే దాని గురించి చింతించి ప్రయోజనం ఏమిటి" అంది అక్కయ్య

అక్కయ్యకు పెళ్లి సంబంధాలు వస్తున్నాయి. సంబంధం యింకా ఏడాదికి నిశ్చయమవుతుందనగా నాన్నగారు రిటైరయిపోయారు. ఒక్క అమ్మాయికయినా పెళ్లి చేయలేక పోయాననే దిగులు ఆయనను బాగా కుంగదీసింది

ఆడపిల్లలకు సాంప్రదాయంగా పెళ్లి చేయాలంటే డబ్బుతోనే పని అని గంగాధర్‌కి నిర్ద్వంద్వంగా అర్థమై పోయింది చిన్న పార్ట్‌టైం ఉద్యోగం చూచుకుంటేనే కాని ఆర్థికంగా తండ్రికి సహాయపడలేనని అర్థం చేసుకున్నాడు

దానితో ఫోర్త్ ఇయర్‌లో అనేక మంది మెడికోలకంటె వెనక పడ్డాడు ఎంత మెరిట్‌తో పాసవాలను కున్నాడో అంత వెనకబడి పోవలసి వచ్చింది

కొత్త కోణంలో పాత అసంతృప్తి తిరిగి విజృంభించింది.

అక్కయ్య దగ్గర తమ్ముడు ఏదో సందర్భంలో బయట పడ్డాడు.

"ఎందుకురా, మానెయ్! నువ్వు పార్ట్‌టైం జాబ్ చేసి మెడిసిన్ చెడగొట్టు కుంటావా! అసలు నీకు ఇలాంటి సలహాలు ఎవర్రా యిచ్చేది?" తిట్టింది అక్కయ్య.

డా. గంగాధర్ తన వూహల్లోంచి బయట పడ్డాడు.

ఆపరేషన్ థియేటర్ లోంచి నర్స్ బయటపడింది స్ప్రింగ్ తలుపు ఆమె వెనుకగా బలంగా మూసుకుంది నర్స్ చెమటలు కక్కుతూ బయటికి పరుగెత్తింది. డా. గంగాధర్ కంగారు పడ్డాడు. నర్స్ అతడిని దాటి వెళ్ళిపోతోంది

అక్కయ్యకు ఆపరేషన్ విజయవంత మవుతుందా! నర్స్ ఎందుకంత కంగారుగా పరుగులు తీసింది అమెను ఆపి అడగటమా మానడమా? ఆపి అడిగితే ఆమె విధి నిర్వహణలో తాను అటంకం కలిగించి నట్టవుతుందేమో!

డా. గంగాధర్‌కి అసంతృప్తిగా వుంది తాను అంతో యింతో నైపుణ్యం వున్న వైద్యుడే! పామరుడిలాగా థియేటర్ బయట నిలబడిపోయి కంగారుపడటంలో అర్థం లేదు. థియేటర్ లోపలికి బయల్దేర బోయాడు.

నర్స్ తిరిగి ఆయవను రాచుకుంటూ సెలైన్ బాటిల్స్‌తో థియేటర్‌లో ప్రవేశించింది డా. గంగాధర్‌ను క్షమించమన్నట్టు చూచి తలుపు మూసేసింది

నర్స్ చూచిన చూపుతో డా గంగాధర్ యిక ముందుకు అడుగు వేయలేక పోయాడు ఉన్నచోటనే నిలబడిపోయ్యాడు

పెళ్ళయి అయిదేళ్ళయినా అక్కయ్యకు పిల్లలు పుట్టలేదు

ప్రయత్న లోపానికి డబ్బు ఒక సమస్య కానే కాలేదు. ఎంతో డబ్బు ఖర్చయింది అయినా ఫలితం లేకపోయింది ఓవరీలో అండోత్పత్తి జరగడం లేదని వైద్య పరీక్షలో తేలింది మానవ శరీరంలో వినాళ గ్రంథులకు అతి ముఖ్యమైన స్థానం వుంది గుండె కంటె, కాలేయం కంటె, మూత్ర పిండాల కంటె వినాళ గ్రంథులు స్రవించే హార్మోన్లకు జీవ రసాయన ప్రక్రియలో ఒక ప్రముఖ స్థానమే వుంది.

అక్కయ్యకు ఓవరీమీది వినాళ గ్రంథిని చురుకు పరచాలి చురుకు పరచాలంటే ఓవరీమీది వినాళ గ్రంథినీ, అవసరమైతే ఓవరీని శస్త్ర చికిత్సకు గురి చేయవలసి వస్తుంది శరీరంలో, ప్రతిఘటనకు సిద్ధపడేముందు వినాళ గ్రంథిలోంచి హార్మోన్ బయటకు స్రవించి అందుకు తగిన శక్తిని సమీకరిస్తుంది

అక్కయ్యను ఆపరేషన్ చేయించుకోవడానికి ఎవరూ సిద్ధపరచ నక్కర లేకపోయింది అక్కయ్యే సిద్ధపడింది

"పిల్లలు లేని బతుకు ఏం బతుకురా గంగా!" అనేది

డా గంగాధర్‌లో మరో అసంతృప్తి జ్వాల రగిలింది ఎంతో కష్టపడి అక్కయ్యకు పెళ్ళి జరిపించారు పిల్లలు పుట్టని బతుకు వ్యర్థమైన బతుకుగా అక్కయ్య భావిస్తోంది ఛీ! ఛీ! ఎంత దారుణమైన పరిస్థితి!

అక్కయ్యను అసంతృప్తి కెరటం తాకిడి నుండి మరలించడానికి డా గంగాధర్ చేయని ప్రయత్నం లేదు

ప్రాక్టీస్ మీద డబ్బు వచ్చి పడోతోంది. ఎం. బి. బి ఎస్ గట్టెక్కిపోయినా ఎం. డి. అయినా మంచి రాంక్ సంపాదించుకోవా లనుకున్నా డాయన ఎం డి. ఎంట్రన్స్ చదువుతూండగానే అక్కయ్య వ్యవహారం ఆయన భుజాల మీద పడింది.

ప్రయత్నాల మధ్యనే అసంతృప్తిగంగా ఎంట్రన్స్ పరీక్ష చదువు కొనసాగింది. ఎంట్రన్స్ పరీక్ష రాసేరోజునే వైద్య పరిశోధన నిర్ధారణ జరిగింది.

చాలా తక్కువ మంది స్త్రీలలో మాత్రమే అంద


గెలవండి

బంగారు బహుమతులు

✱ కొనండి గాంధిటెక్స్ కాటన్ చీరలు ✱



1 మొదటి బహుమతి, నగల సెట్టు · బంగారపు నెక్లెస్, దిద్దులు, ఒకజత గాజులు, ఒక వుంగరం బరువు 65 గ్రాములు, 22 క్యారెట్లు

2 రెండవ బహుమతి బంగారపు గొలుసు, ఒకజత లోలాకులు, బరువు 28 గ్రాములు, 22 క్యారెట్లు

3 మూడవ బహుమతులు (రెండు) · ఒక్కొక్క జత బంగారపు గాజులు, ఒక్కొక్క గాజు 10 గ్రాములు, మొత్తం 40 గ్రాములు, 22 క్యారెట్లు

4 నాల్గవ బహుమతులు 21 ఒక్కొక్క జతలోలాకులు, బరువు 8 గ్రాములు, మొత్తం 168 గ్రాములు

చీరచీరకి కూపన్
ప్రతి కూపన్‌కీ బహుమతి పొందే అవకాశం

స్కీము పొడిగించబడినది. డ్రా విజయవాడ వస్త్రలతలో సెప్టెంబరు 30 వ తేదీ

గాంధిటెక్స్©
కాటన్‌శారీస్

నిలువెల్లా అందం!
వంటెనిండా బంగారం!!

విసర్జన జరగదు.

శశికళ కూడా అరుదైన పేషెంట్ అయి కూర్చుంది. అరుదైన సమస్యకు అరుదైన పరిష్కారం సాధించడం కష్టమైన ప్రక్రియే అవును.

ఎంట్రన్స్ పరీక్ష రాస్తున్నాడన్న మాటేకాని మనసు మనసులో లేదు. బిట్స్‌కి టిక్స్ పెడుతుంటే కూడా పూర్తి మనసు పెట్టలేక పోయాడు. సరయిన సమాధానాలు తెలిసి కూడా అవధానం కేంద్రీకరించలేక రెండు బిట్స్‌కి తప్పు చుక్కలు పెట్టాడు. వాటిని మార్చి అసలు సమాధానాలకు టిక్స్ పెట్టాలంటే మైనస్ మార్కులకు తలొగ్గాలి.

తన భవిష్యత్తేమిటో అప్పుడే అర్థమై పోయింది. డా. గంగాధర్‌కి.

తాను తప్పు చేసిన రెండు బిట్స్ ఎంత బుద్ధిహీనుడు కూడా తప్పు చేయడు. తనకు ఖచ్చితంగా తక్కువ రాంక్ వస్తుంది.

జీవితంలో అసంతృప్తి జ్వాల యింకా తనను విడిచి పెట్టలేదు.

ఉద్యోగం చేసే డాక్టర్లకు కోటా ప్రకారం ఆరు పాయింట్ ఏడు శాతం ఎం. డి. సీట్లు కేటాయించారు. తనతో బాటు రాసిన వృత్తి వైద్యులు చాలా మందే వున్నారు. వారికి తనకంటె సీట్లు వచ్చే అవకాశాలు హెచ్చుగా వున్నాయి. ఉంటాయి కూడా!

పరీక్ష రాసి అసంతృప్తిగా యింటికి తిరిగి వచ్చాడు.

ఎంత డబ్బువుండి ఎన్ని అవకాశాలు సంపాదించుకుని ఎంత కష్టపడి చదివితే మాత్రం ఏముంది? తనకు ఎం. డి. సీటు రాదుగాక రాదు.

ఛీఫ్ సర్జన్ తన అక్కయ్యకు రాసిన డయాగ్నసిస్ రిపోర్ట్ చదివాడు డా. గంగాధర్. అరుదైన పరిష్కారమే అయినా అది తన చేతుల్లోంచి తప్పించుకు పోయిన పరిష్కారం కానేకాదు.

డబ్బు వెదజల్లి మందులు కొని అక్కయ్యకు పరీక్షల ఏర్పాటు చేయించాడు. బావగారు కూడా యథాశక్తితో తోడ్పడ్డాడు.

అక్కయ్య మీద పరీక్షలు ఇంకా ఒక కొలిక్కి రాలేదు కాని ఎంట్రన్స్ పరీక్షా ఫలితాలు వచ్చేశాయి. డా. గంగాధర్ ఊహించినంత పనీ అయింది. తనకంటె రెండే మార్కులు ఎక్కువ వచ్చిన వాడికి చివరి సీటు అంటే ఆరో సీటు దాఖలు పడిపోయింది. రెండు తప్పు బిట్లు రెండు మార్కులను కబళించడమే కాకుండా ఏకంగా ఎం. డి. సీటుకే ఎసరు పెట్టాయి.

అసంతృప్తి కూపంలో మునిగి పోయాడు డా. గంగాధర్.

తాను ఎంత ప్రయత్నిస్తే ఏముంది! అవకాశం అందినట్టే అంది చేజారిపోతుంటే ఒక మానవ ప్రయత్నానికి విలువేముంది? ఇప్పుడేం చేయాలి?

అక్కయ్య మీద పరీక్షలు జరిపిన ఛీఫ్ సర్జన్ ఆయన బాధను గమనించాడు. ఎం. డి. సీట్లు ఆరు కాదు, ఏడు అవుతాయని తెలియ చెప్పారు. ఆరూ పాయింట్ ఏడు శాతం అంటే ఏడు సీట్లుగా పరిగణించుకోవలసి వుంది.

ఆయన మాట నిజమే!

పాయింట్ ఏడు శాతం చొప్పున ఎం. డి. సీట్ తనవరకూ రావాలి. ఏడో సీట్ కేటాయింపడం అంటూ జరిగితే తనకు తప్ప వేరెవరికీ కేటాయించడానికి లేదు- అని ఉదహరిస్తూ యూనివర్శిటీకి ఉత్తరం రాసుకున్నాడు డా. గంగాధర్.

యూనివర్శిటీ తన సహజ స్వభావంతో ఆయన ఉత్తరాన్ని ఖాతరు చేయలేదు. శిష్యులూ, అభిమానులూ కోరిక మీద హైకోర్టులో కేసు వేశారు. హైకోర్టులో వాయిదాకి వచ్చినప్పుడల్లా కావలసినంత డబ్బు ఖర్చవుతూ వచ్చింది.

కోర్ట్ కేసంటే జలగలతో నే వ్యవహారం అంతాను!

అయినప్పటికీ డా. గంగాధర్ అసంతృప్తి ఫీలవ లేదు. తన జాతకమే అంతేనేమో! తనకు జాతకంమీద నమ్మకం వుందో లేదో కూడా ఆయనకి స్పష్టమైన నిర్ధారణ లేదు. జాతకమంటే జీవితంగా అన్వయించు కోవాలేమో కూడా తెలియదు.

ఏ ప్రతిఫలం కూడా తనకు యింతవరకూ శ్రమపడకుండా అంద లేదు. మామూలుగా లభించేది కూడా సాగరమథనం చేసి సాధించ వలసి వచ్చింది. తన ఎం. డి. సీటు కూడా ఇంతే! ఇప్పుడు ఇంకానయం! గతంలో ప్రయత్నం చేసుకోవాలంటే ఇప్పుడున్నంత ఆర్థిక సదుపాయం కూడా వుండేది కాదు!

డా. గంగాధర్ మరో టెన్షకి గురయ్యాడు.

రేపే మెడికల్ కాలేజీలో చేరడానికి చివరిరోజు. హైకోర్టులో కేసు తీర్పు రేపే రానుంది. తీర్పు ఎప్పటికప్పుడు రోజారోజుకూ వాయిదా పడుతూ వచ్చింది. హైకోర్టు తీర్పు చూచుకోవాలి. తీర్పు తనకు అనుకూలంగానే వస్తుందని చెప్పాడు లాయర్.

తీర్పు పాఠం అందేవరకూ ఆగకుండా యూనివర్శిటీకీ, మెడికల్ కాలేజీకీ టెలిగ్రాం సందేశం యివ్వాలి. హైకోర్టునుండే యిప్పించాలి.

ఆ మర్నాడే ఆయన జీవితంలో మరపురానిరోజుగా మిగిలిపోతుందని డా. గంగాధర్ ఆ క్షణంలో వూహించలేకపోయాడు. ఆపరేషన్ థియేటర్ తలుపు తెరచుకోవడంతో డా. గంగాధర్ ఆలోచనలు తెగిపోయాయి.

ఛీఫ్‌సర్జనూ ఆయన అనుచరులూంత్రూ యివతలికివచ్చారు. వారి మొహాల్లో విషాద...

## మంగుళూరు విద్యార్థి మహత్తర శక్తి

మనిషి జ్ఞాపక శక్తిపైన అమెరికాలోని కాన్సస్ యూనివర్శిటీలో 157,000 డాలర్ల వ్యయంతో జరుగుతున్న ఒక విశిష్ట పరిశోధనకు ఒక భారతీయ విద్యార్థి పరిశోధనాంశమయ్యాడు!

మంగుళూరులోని ఒక ప్రముఖ శస్త్ర చికిత్సా నిపుణుని కుమారుడైన 32 ఏళ్ల రాజన్ మహదేవన్ కాన్సస్ యూనివర్శిటీలో మనస్తత్వ శాస్త్రాన్ని అభ్యసిస్తున్నాడు.

"గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్" సంపాదకులు 'పై'(π)విలువపైన జ్ఞాపకశక్తిని విప రించమని సూచించడంతో రాజన్ 1980 నుంచి దానిపైన దృష్టి కేంద్రీకరించి 1981 జూలైలో అతడు మంగుళూరులో క్రిక్కిరిసిన ప్రేక్షకులసమక్షంలో 'పై' విలువను 31,811 వ అంకె వరకు చెప్పగలిగాడు. 3 గంటల 49 నిమిషాలపాటు జరిపిన యీ అద్భుత గణాంక విన్యాసం అతడికి గిన్నీస్ బుక్‌లో స్థానం సంపాదించి పెట్టింది. అయితే 1987 లో ఒక జాపనీస్ వ్యక్తి 40,000 వ అంకె వరకు వల్లించడం ద్వారా ఇతడి రికార్డును అధిగమించాడు. అయినప్పటికీ "నేను నా స్థానాన్ని తిరిగి గెలుచు కోవాలనే కృత నిశ్చయంతో వున్నాను. సురక్షితమైన స్థానాన్ని పొందాలంటే లక్ష అంకెల వరకైనా చెప్పగలగాలి" అని రాజన్ మహదేవన్ అన్నారు.

ప్రపంచంలో సజీవులైవున్న సుమారు అరడజను మంది 'సూపర్ మ్నెమోనిస్ట్స్' (అసాధారణ జ్ఞాపక శక్తి కలవారు)లో రాజన్ ఒకరు. కొన్ని విషయాలు మిగతా విషయాలకంటె ఎక్కువగా ఎందువల్ల స్మృతిపథంలో నిలిచిపోతాయనేది అంచనా వేయ డానికి ఇప్పుడు రాజన్‌పై జరుగుతున్న పరిశోధనలో ప్రయత్నం జరుగుతున్నది. తాను అంకెలను నిజ జీవన పరిస్థితులతో అనుసంధానించడం ద్వారా వాటిని గుర్తు పెట్టుకోగలుగుతున్నట్లు రాజన్ తెలియచేశారు. ఇతనిపై పరిశోధనలు మానవ జ్ఞాపకశక్తి గురించి లోతైన అవగాహనను కలిగించ టమే కాక, సైకాలజిస్టులకు, న్యూరో బయాలజిస్టు లకు, మానవ మేధా శక్తిని తయారు చేయాలని ప్రయత్నించే ఇంజనీర్లకు ఎంతగానో ఉపయోగ పడతాయని భావిస్తున్నారు.

# పరుగో... పరుగు

మేము మా మామిడి తోట క్రొత్తగా వేసిన రోజుల్లో నేను మొక్కలకు కాపలాగా ప్రతీరోజు వెళ్ళేవాడిని. ఎప్పటిలాగే ఆరోజు బయల్దేరి వెడుతూ నా స్నేహితుడు 'చలం'ని తోడుగా తీసుకుని వెళ్ళాను ఇంతలో.

ఎక్కడినుంచి వచ్చాయో కానీ ఇరవయి ముప్పయిదాకా వున్న కోతుల మంద ఒకటి వచ్చింది అందులో కొన్ని పిల్లలు తల్లుల పొట్టలకు కరచుకొని చూడ ముచ్చటగా వున్నాయి "అరే చలం కోతుల మంద తోటలోకి వచ్చిందిరా వెళ్ళగొడదాం రా" అంటూ మంద దగ్గరకు వెళ్ళాం

వాటికి "మొలత్రాడు" చూపితే పారిపోతాయి అని ఎవరో అనుకుంటుంటే విన్నాను అదేవిధంగా నా నడుముకు వున్న త్రాడుని విప్పి వీరోచితంగా వాటికేసి చూపుతూ ఆ త్రాడును కీ చైన్‌ని త్రిప్పినట్లు త్రిప్పుతున్నాను. కానీ అవి బెదరలేదు సరికదా అవి మమ్మల్ని చుట్టు ముట్టినాయి. మాలో భయం మొదలైంది. కాళ్ళు వణుకుతున్నాయి కొంచెం ధైర్యం తెచ్చుకొని ఇస్సు. ఇస్సు అంటూ దారి వెతుక్కుని కాళ్ళకు బుద్ధి చెప్పాం. క్రింద పడుతూ లేస్తూ పరుగెత్తుకుంటూ వెనక్కి చూస్తే ఏముంది? అవి మా వెంటే వస్తున్నాయి. పెద్దగా 'రక్షించండి రక్షించండి' అంటూ పరిగెత్తుతుంటే అటుగా వెళ్తున్నవారు కర్రలతో ఆ కోతులను అదిలించేసరికి వెళ్ళిపోయాయి.

ఆ తర్వాత మా కాళ్ళ వైపు చూస్కుంటే ఏముంది .."మోకాలి చిప్పలు" నెత్తురు మయమై వున్నాయి. ఆ సంగతి గుర్తొచ్చినప్పుడల్లా పట్టరాని నవ్వొస్తుంది. —యర్రం భాస్కరరావు

## నవ్వు ఆరోగ్యం

# పాదుకలు

ఒక పర్యాయం 'పాదుకా పట్టాభిషేకం' వీధినాటకం వేయడానికి మా యువకుల మిత్రమండలి నిర్ణయించుకున్నాం! సుమారు మూడు నెలలు పద్యాలు, సంభాషణలు తర్ఫీదు పొందాం! ఆ నాటకానికి దర్శకత్వం



వహించింది కూడా నేనే! రాముని పాత్ర కూడా నేనే! చందా సొమ్ముతో గాక, పాదుకలు (చెక్కవి) స్వయంగా నా స్వంతసొమ్ముతో ఒక మంచి వడ్రంగిమేస్త్రీ చేత చేయించుకున్నాను కొత్తలో ఆ చెక్క పాదుకలతో నడవటం మహా ఇబ్బందిగా వుండేది! సంభాషణలు చెపుతూ ఎక్కడ జారిపడతానోనని, మహా భయంగా కూడా వుండేది!

నాటకం వేసేరోజు రానేవచ్చేసింది ఆ రోజు రంగస్థలం సిద్ధమయింది. మొఖానికి రంగువేసుకోవడం పూర్తయింది. ఇంక పాదుకలు వేసుకోవాలి. పాదుకల కోసం వెదికాను! ఆశ్చర్యం! నా 'పాదుకలు' కనిపించలేదు! నాతో పాటు సీత – భరతుడు – లక్ష్మణుడు తెగవెదికారు మిగతా పాత్రధారులుకూడా పాదుకలకోసం వెదికి తెగవిసుగుచెందారు, బయటనున్న ప్రేక్షకులకు కూడా ఆ సంగతి తెలిసిపోయింది! ఈ 'లలు – చప్పట్లు – గోల మొదలయింది! ఏమిచేయాలో అర్థంకాలేదు ఒక సాధువుగారు తన చెక్కపాదుకలు తెచ్చి "రామయ్యా! చింతించకు! నా పాదుకలతో నాటకం నడిపించు" అన్నారు సరేనని సాధువుగారి పాదుకలు వేసుకున్నాను. నాటకం మొదలయింది అలవాటు లేని ఆ పాదుకల వల్ల నడుస్తూనే ఒకసారి జర్రున జారిపడ్డాను!! అంతే. .. .!!

– జోగిమహంతి సుధాకరరావు

చూపుల్లో ఆందోళన డా గంగాధర్ మనసు కీడును శంకిస్తోంది చీఫ్‌సర్జన్‌వైపు గాభరాగా అడుగులు వేశాడు.

"ఫరవాలేదనుకుంటాను గంగాధర్. ఇలాంటి కేసుల్ను ఎక్కడా చూడలేదు! జనరల్ ఎనస్తీషియా పడదా మీ సిస్టర్‌కి" అడిగాడు చీఫ్‌సర్జన్

"స్పైనల్ యిచ్చారా సర్!" అడిగాడు డా గంగాధర్

"లేదు జనరల్ ఎనస్తీషియాలోనే వుంచాం. మధ్యలో పేషెంట్ కదిలింది. అయినా ఫరవాలేదనుకుంటాను. షీ విల్‌బి ఆల్‌రైట్ బై టుమారో...."

"అసలేమయింది సర్?"

"చెప్పలేను గంగాధర్. ఆమె స్పృహలోకివస్తే ఆడవాళ్ళలో అందం ఎందుకు విడుదలకావడంలేదో రహస్యం విడిపోవచ్చు ననుకుంటాను."

చీఫ్ సర్జన్ అతడి భుజంతట్టి యిక మాట్లాడవలసిందేమీలేదన్నట్లు వెళ్ళిపోయాడు ఆయన అసిస్టెంట్స్‌లో ఏ ఒక్క డాక్టర్ కూడా మాట్లాడలేదు అక్కయ్యను ఇంటెన్సివ్‌కేర్ యూనిట్‌లో వుంచినట్లుమాత్రం డా గంగాధర్ అర్థంచేసుకున్నాడు ఆ రాత్రంతా డా గంగాధర్, ఆయన బావగారూ ఆస్పత్రిలోనే వుండిపోయారు

గంటగంటకూ పేషెంట్ పరిస్థితి గురించి తెలుసుకుంటూవస్తూనేవున్నాడు కాని డా. గంగాధర్‌కి ఏమీ అంతుపట్టలేదు

తెల్లవారితేగాని అక్కయ్య జీవనరహస్యం బయటపడదు

తెల్లవారితేగాని కోర్టు కేసు తెగదు. తాను ఎలాగయినా సరే డాక్టరాఫ్ మెడిసిన్ చదవాలి అక్కయ్య లాంటి ఎంతోమంది రోగుల రోగాలమీద పరిపూర్ణమైన అవగాహన సంపాదించుకోవాలి.

అక్కయ్యను తాను తిరిగి మామూలు మనిషిలాగా చూడగలడా?

అక్కయ్య కోరికమేరకు తాను ఎం డి చదవగలడా?

తెల్లవారింది.

డా. గంగాధర్ బతుకులో తీరని అసంతృప్తి పెనుతుఫానే అయింది. అతి అరుదైన వైద్యచికిత్సపొంది కూడా అక్కయ్య జీవితం తెల్లవారిపోయింది

డా. గంగాధర్ చాలసేపటివరకూ మనిషి కాలేకపోయాడు భారంగా టెలిఫోన్‌వద్ద కూర్చున్నాడు అక్కయ్య లేకపోయినా అక్కయ్య ఆశయాన్ని తాను నెరవేర్చితీరాలి హైకోర్టు నుంచి తీర్పు రావాలి.

ఈ రోజే అడ్మిషన్స్‌కి చివరిరోజు టెలిఫోన్ మోగింది.

హైకోర్టు నుండి లాయర్ మాట్లాడుతున్నాడు.

అసంతృప్తి కెరటాల తాకిడి కలిగినా డా. గంగాధర్ ఆశాజీవి ఆశ ఒక్కటే మనిషిని కర్తవ్యోన్ముఖుడ్ని చేస్తుంది. డబ్బుకాదు! డబ్బు మీది కాంక్షా కాదు. డాక్టర్ గంగాధర్ ఎం. డి అయితీరుతాడు. ఇప్పటినుండయినా కావచ్చు. ఒక ఏడాది తర్వాతనుండైనా కావచ్చు. కృషితో నాస్తి దుర్భిక్షమ్!